తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
20 ఫిబ్రవరి 2025
పేజీలు : 08



# వేటాడి.. వెంటాడి..
# కత్తులతో నరికి





- మాజీ కౌన్సిలర్ భర్త దారుణ హత్య..
- పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమీపంలోనే ఘటన..
- భూపాలపల్లిలో భయం భయం..

వార్త మెయిన్ 3 లో

## భూపాలపల్లిలో ఉద్రిక్తత..

### న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల ధర్నా..



భూపాలపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): భూపాలపల్లి పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన నాగవెల్లి రాజలింగమూర్తి బుధవారం రాత్రి ద్విచక్ర వాహనం పై వెళుతుండగా దారుణ హత్యకు గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహం వద్దకు చేరుకుని బోరున విలపించారు. అనంతరం కోపోద్రిక్తులై బంధువుల సాయంతో పెద్ద ఎత్తున ఇదే రాత్రి అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని ధర్నా నిర్వహించారు. హంతకులను పట్టుకుని శిక్షించాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, అర్ధరాత్రి సుమారు గంటపాటు ధర్నా నిర్వహించారు. హంతకులను పట్టుకునే వరకు, తాము దహన సంస్కారాలు నిర్వహించబోమని తేల్చి చెప్పారు.

## రాజలింగమూర్తి పై దాడి దారుణం..

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): రాజలింగమూర్తిపై దాడి చేయడం దారుణమని, ఈ దాడిని ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెప్పారు. రెడ్డికాలనీలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి ని కొంతమంది గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేయగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన అందుబాటులో ఉన్న కాంగ్రెస్ నేతలతో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలో మృతుని బంధువులను ఎమ్మెల్యే ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాజలింగమూర్తి పై జరిగిన దాడిని అత్యంత తీవ్రంగా ఖండిస్తున్నానని, ఈ దాడి వెనుక ఎంతటివారున్నా శిక్షించాలని అన్నారు. ఈ దాడిపై పోలీసులు సమగ్ర విచారణ చేసి, త్వరగా దోషులను గుర్తించి శిక్షపడేలా చూడాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవడానికి అనేకమార్గాలు ఉన్నాయని, ఇలా హత్యలు చేయడం సమస్యకు పరిష్కారం కాదని ఎమ్మెల్యే అన్నారు.

## కెసిఆర్ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు

- అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోంది
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారంలో సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) : గత పదేండ్ల పాలనలో కేసీఆర్ విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందన తెలిపారు. ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించినటువంటి మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారానికి పోతే సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.విద్య వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారు అన్నారు.అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోంది.బి ఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతోంది.పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3రెట్లు అధికంగా ఇవ్వాలి... కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు.నేషనల్ హై వే కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి.. కేంద్రం డబ్బు లు చెల్లిస్తుంది. గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ఈటెల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారు గ్రీన్ ఫిల్డ్ మిగతా 2లో..

## వరంగల్ అర్బన్ పరిధిలోనే రిజిస్ట్రేషన్లు జరపాలి



వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) : ఖిలవరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ పరిధి లోని ఖిలవరంగల్ మండలం తో పాటు, కాశిబుగ్గ, రామన్నపేట, దేశాయి పేట, ఏనుమాముల, చింతల్, ఉర్సు, రంగశాయి పేట, ఐలోని మండలం తో కూడుకున్న ప్రాంతాలను, వరంగల్ తూర్పు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మెన్ శామంతుల శ్రీనివాస్,బుధవారం రాంనగర్ లోని మంత్రి స్వగృహం లో కలిసి వినతి పత్రం సమర్పించారు.యీ సందర్భంగా తక్షనమే రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుద్ద ప్రకాష్ కి ఫోన్ ద్వారా సమస్యను తెలిపారు, వెంటనే తగు చర్యలు తీసుకోవాలి అని కొరారు.ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ తో పాటు పలువురు న్యాయవాదులు, దస్తవేజు లేకరులు మంత్రి సురేఖ కు ప్రత్యేక కృత్తతలు తెలిపారు.

## దారి ఇవ్వలేదని బదనాం చేస్తున్నరు..

- అధికారులు విచారణ చేస్తే అసలు నిజాలు తెలుస్తాయి..
- కావాలనే తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారు..
- కలెక్టరేట్ ముందు బాధిత రైతుల నిరసన..



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): దారి ఇవ్వడం లేదని తమపై కక్ష కట్టి బదనాం చేస్తున్నారని, అధికారులు విచారణ చేపడితే అసలు నిజాలు తెలుస్తాయని నర్సింగాపూర్ కు చెందిన బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకునేందుకు పర్మిషన్ ఇవ్వాలంటూ ఇటీవలె వృద్ధ దంపతులు జిల్లా కలెక్టరేట్ ముందు చేసిన నిరసనను వారు ఖండిస్తూ, బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు ఇనుగాల తిరుపతి మాట్లాడుతూ మొగుళ్లపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తనకు ఒక ఎకరం 5 గుంటల భూమి ఉందని, పట్టా పాస్ బుక్కు కూడా ఉందని అన్నారు. అయితే వేములపల్లి కి చెందిన సంది ప్రతాపరెడ్డి గత కొంతకాలంగా మమ్మల్ని వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. తన భూమిలో నుండి దారి ఇవ్వనందుకు అసత్యపు ఆరోపణలు చేస్తూ, అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని తెలియజేశారు. దళితుడు నైన తన భూమి లాక్కునే ప్రయత్నంలో భాగంగా మిగతా 2లో..

# ప్రతి విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912

- 24/7 వినియోగదారులకు అందుబాటులోకి టోల్‌ఫ్రీ నెంబర్
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం లో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్, 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, లోవోల్టేజి, బ్రేక్ డౌన్స్, ప్రమాదభరితంగా ఉన్న స్తంభాలు, వైర్లు సమస్యలు తలెత్తినా, విద్యుత్ బిల్లులో పేరు మార్పు, బిల్లులలో తేడాలు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్నా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్ల కోసమైనా, నూతన సర్వీసు మంజూరు, సర్వీస్ క్యాన్సలేషన్ వంటి, అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటువంటి సమస్యలున్నా మొదలగు అన్ని రకాల విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు. ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తు పెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు. అలాగే రైతులకు అవగాహన కల్పించడం కొరకు ఈ నంబర్ ను ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ల పై ముద్రించామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు. ముఖ్యమయిన కార్యాలయాలకి నిరంతర విద్యుత్ సరఫరా కి తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులని నిర్దేశించడం జరిగినదని ఆయన తెలిపారు.

**మండల అధికారుల ఫోన్ నెంబర్లు:**

1)ములుగు :9440814942
2)మల్లంపల్లి :8333923909
3)వెంకటాపూర్ :9440814859
4)గోవిందారావపేట:9440814857
5)తాడ్వాయి :7901678229
6) ఏటూరునాగారం :9440814867
7)కన్నాయిగూడెం :7901678232
9)మంగపేట :9440814941
10)వాజేడు :9440159490
11)నూగూరు వెంకటాపురం :944081475

# కెసిఆర్ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు

హై వే పనులు వేగంగా జరుగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది కేంద్రం పై బురద జల్లే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది అన్నారు. ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తున్నాం.. సర్వే మళ్లీ చేయాలి.. లేదంటే రైతుల తరుపున ఉద్యమిస్తాం రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డాడుతున్నారు.. భద్రకాళి చెరువు విషయంలో అన్నిట్లోనూ విఫలమవుతున్న కాంగ్రెస్ అప్పుడు టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలు తీర్చగలిగే పార్టీ అది ఒకే ఒక్కటి అదే భారతి జనతా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు గంట రవి, సంతోష్ రెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, జిల్లా కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ బైరి మురళీకృష్ణ మరియు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, తదితర బిజెపి నాయకులు, రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దారి ఇవ్వలేదని బదనాం చేస్తున్నరు

ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. గతంలో అధికారులు ఈ విషయంపై గ్రామసభ నిర్వహించి, విచారణ చేపట్టి అప్పటి కలెక్టర్ కు నివేదిక ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ కొత్త నాటకానికి తెర లేపారని, ఈ విషయంపై అధికారులు విచారణ చేస్తే అసలు నిజాలు బయటపడతాయని, అధికారులు స్పందించి విచారణ చేపట్టి తగు న్యాయం చేయాలని, తనను బదనాం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు ఇనుగాల రవి, స్వామి, రాజు, శనిగరం సదయ్య, గౌరె అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మకూరు డ్యాం నుండి నీటి విడుదల

బచ్చన్నపేట ఫిబ్రవరి 19 (జనం సాక్షి): బొమ్మకూరు డ్యామ్ ను పరిశీలించి అనంతరం అధికారులతోటి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో మాట్లాడి పిచ్చి డ్యాం నుండి రెండు పంపుల ద్వారా కన్నెబోయిన గూడెం కు నీటిని విడుదల చేయడం జరిగిందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా సందీప్ తదితరులు ఉన్నారు.

## చిన్ననాటి స్నేహితుని పరామర్శించిన బాల్య మిత్రులు



మహా ముత్తారం ఫిబ్రవరి 19 (జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని మాదారం గ్రామానికి చెందిన మా బాల్యమిత్రుడు పంతకాని సూర్యనారాయణ జర్నలిస్టు సూర్య విలేకరి ఇటీవల యాక్సిడెంట్ లో కాలు విరిగి బెడ్ రెస్ట్ లో ఉండగా అతనిని పరామర్శించారు. మా మిత్రునికి కష్టసుఖాల్లో అండగా ఉంటామని నువ్వు ఏ విషయంలోనూ అధైర్య పడవద్దని మిత్రునికి సూచించారు. చిన్ననాటి స్నేహం ఎన్నటికీ మర్చిపోరాదని ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ గంగారంలో చదివిన చిన్ననాటి మిత్రులందరికీ పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి

- సంత్ సేవాలాల్ సమాజానికే గురువు
- ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు
- హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) : గిరిజనుల అభివృద్ధికి,తండాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, సద్గురు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారా లకే కాదు మొత్తం సమాజానికే గురువని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివునిపల్లి పద్మావతి గార్డెన్స్ లో బుధవారం అధికార కంగా నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గ పరిధిలోని బంజార నాయకులు, మహిళలు సాంప్రదాయ దుస్తులలో ఎంపీ, ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బంజారామహిళలతోనృత్యం చేసి సందడి చేశారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా, ఆనందంగా ఉందని తెలిపారు. మనందరి ఆరాధ్య దైవం, మన జీవితాలను, భవిష్యత్ ను తీర్చిదిద్దిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బంజారాల కు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, బంజారాగురువు రమేష్ నాయక్, బంజారా నాయకులు రాజేష్ నాయక్,లకావత్ చిరంజీవి నాయ క్, కుర్ర వెంకటేష్ నాయక్, భూక్య రమేష్ నాయక్, స్వామి నాయక్, శ్రీనివాస్ నాయక్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో పది శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- కెజిబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ,విద్యార్థులతో సహ పంక్తి భోజనం



రేగొండ, ఫిబ్రవరి 19 (జనంసాక్షి): మండలంలోని రేగొండ కెజిబివి పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని విద్యార్థులకు సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. పరీక్షలకు ఇంకా నెల రోజులు సమయం ఉన్నదని ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను సన్నద్ధం చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలని, ఏదేని కంటి సమస్య ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలు అందచేస్తామని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ మనోరమ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్, మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిజాన్ని ప్రతిఘటిద్దాం : సిపిఐ (ఎంఎల్)



గంగారం ఫిబ్రవరి 19 (జనం సాక్షి) : దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం పీడరలిజంలకై ప్రతి ఒక్కరూ పోరాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు పిలుపునిచ్చారు. బుధవారం చలో ఢిల్లీ కార్యక్రమం పిలుపులో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులో కేంద్రం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించడం జరిగిందని ఉపాధి కల్పనపై, కనీసం రైతులకు మద్దతు ధరపై బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు. దేశంలో నెలకొన్న కార్పొరేట్, మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిజాన్ని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి ఒంటరిని చేసి తరిమికొట్టాలని పిలుపునిచ్చారుజ ఈ కార్యక్రమంలో సంయుక్త మండల నాయకులు కంగాల పాపన్న, రాజబోయిన రాజు, అప్పారావు, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## జప్తు చేసిన ఇసుక వేలం

దస్తూరాబాద్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 21 వ తేదీన ఇసుక వేలం వేయనున్నట్లు తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్ ల ఇసుకను జప్తి చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ 21వ తారీఖున జప్తి చేయబడిన ఇసుకను వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 06 క్యూబిక్ మీటర్ల ఇసుక రూ. 1800 ప్రారంభ ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

# పర్యాటక పరంలో కోట గుళ్ళకు ప్రత్యేక స్థానం

- రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- కోటగుళ్లలో శివరాత్రి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ





**గణపురం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** కోటగుళ్ళకు పర్యాటక పరంలో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే గండ్ర కోటగుళ్ళ ను సందర్శించి మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శివకాల్యాణ మహొత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని చారిత్రాత్మక దేవాలయాలను పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కోట గుళ్ళకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జిల్లాలోనే ముఖ్యమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. శివరాత్రి మహొత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ ఆరుముల్ల ఎల్ల స్వామి, సల్వాది సురేష్, దూడపాక పున్నమ్ కొడగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణాను నియత్రించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో ఇసుక తరలించే వాగులను ఆకస్మికంగా సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ బుధవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల నేరెళ్ళ వాగును సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ హరికృష్ణను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు.

**చెక్ పోస్టను తనిఖీ చేసిన సీపీ**

అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్ పోస్టను వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా సిపి ముందుగా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్ పోస్ట్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను సవరించాలి

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తయారు చేసిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేయాలని 10 కమ్యూనిస్టు విప్లవ పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో వివిధ వామపక్ష విప్లవ పార్టీల నాయకులు కార్యకర్తలు మధ్యాహ్నం 12 గంటలకు అరగంట సేపు ధర్నా చేశారు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నా అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సిపిఎం జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల సిపిఐ ఎంఎల్ నీ డెమోక్రసీ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఎంసిపిఐ యు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఎస్ యు సిఐ నాయకులు, సత్యనారాయణలు మాటాడారు.ఎల్ఐసి 100% ప్రైవేట్ పరం చేయడం ఆపేయాలని ప్రవర్తన సంస్థలను ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ప్రైవేటు పరం చేయడం ఆపివేయాలని గ్రామీణ ఉపాధి హామీ పథకంకు 50 శాతం నిధులు పెంచాలని జిడిపిలో విద్య వైద్య రంగాలకు మూడు శాతం నిధులు అదనంగా ఇవ్వాలని ప్రజా పంపిణీ వ్యవస్థకు సబ్సిడీలు పెంచాలని ఎస్సీ ఎస్టీ రంగాలకు మహిళా శిశు సంక్షేమ శాఖలకు అధిక నిధులు కేటాయించాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పెంచిన పనులను తగ్గించాలని తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి బషీర్ ఆడెపు సదయ్య పనస ప్రసాద్, ఐతం నగేష్ టి భవాని దుర్గయ్య ఇనుముల శ్రీనివాస్ రంజిత్ గన్నారపు రమేష్ గంద్రతి హరిబాబు ప్రశాంత్ మాలి ప్రభాకర్ దేశెట్టి సమ్మయ్య మధు సురేష్ వాణి ఉదయశ్రీలతో పాటు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇంగ్లీష్ డిక్షనరీల పంపిణీ కార్యక్రమం

**వరంగల్ ఈస్ట్,(జనంసాక్షి):** ఉర్సు కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ అధ్యక్షత వహించగా మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల పెల్లి యాకోబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు భవిష్యత్తులో మంచి క్రమశిక్షణ గల పౌరులుగా సమాజానికి సేవలు అందించా లని,సమాజంలో మంచి వ్యక్తిగా ఉన్నత భావాలతో జీవించాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బిక్షపతి, ప్రసాద్, భాగ్యలక్ష్మి, ఉమాకుమారి,సంధ్యారాణి, సుఖన్య, రేఖ, పాల్గొన్నారు.



# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుక



**శాయంపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** శాయంపేట మండల కేంద్రంలో ఆరె సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ యొక్క 395 జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆర్య సంఘం మండల అధ్యక్షుడు దుర్నాల రాజు చత్రపతి శివాజీ యొక్క చిత్రపటానికి పూలమా లవేసి ,కేకు కట్ చేసి నివాళులు అర్పించారు .అనంతరం మాట్లాడుతూ భారతదేశంలో మరాఠ సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన గొప్ప వీరుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు. స్త్రీని గౌరవించి, సతీసహగమనాన్ని రూపుమాపి, హిందూ ధర్మా నికి వన్నెతెచ్చిన గొప్ప వీరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె సంఘం గౌరవ అధ్యక్షులు ఇటికాల పాపారావు, ఉపాధ్యక్షుడు మొగిడే మహేందర్, గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వాసవి కుటుంబ భద్రత స్కీమ్ ఎంతో ఉపయోగకరం



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** వాసవి కుటుంబ భద్రత స్కీమ్ ఎంతో ఉపయోగకరంగా ఉందని వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాష్ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం భర్త చనిపోయిన మహిళ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గుండా ప్రకాష్ రావు మాట్లాడుతూ వేముల సంతోష్ అనే వ్యక్తి ఇటీవల ఆకస్మికంగా మరణించడంతో అతని భార్య ప్రవీణకు రూపాయలు 50 వేల నగదును అందించినట్లు తెలిపారు. ఆర్యవైశ్యులకు అండగా పట్టణ ఆర్యవైశ్య సంఘం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 11 పరపతి సంఘాలు నిర్వహిస్తున్నామని ఇందులో సుమారు 2 000 మంది సభ్యులు ఉన్నట్లు పేర్కొన్నారు.ఆర్యవైశ్యుల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పాటుపడుతున్నట్లు గుండా ప్రకాష్ రావు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు మల్యాల వీర మల్లయ్య, దాచేపల్లి సీతారాం పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**భూపాలపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21 శుక్రవారం నాడు అంబేద్కర్ గ్రౌండ్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు , మాత ఆయుర్వేదిక్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ తరపున డాక్టర్ విశ్వనాథ్ మహర్షి పాల్గొని దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి, అవగాహన కల్పిస్తూ సలహాలు సూచనలు ఇస్తూ మందులు కూడా ఇస్తాం అనీ సింగరేణి పర్సనల్ మేనేజర్ కావూరు మారుతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవకాశాన్ని సింగరేణి కార్మికులు స్థానిక ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు ఘనసన్మానం



**నెరడిగొండ ఫిబ్రవరి19(జనంసాక్షి):** ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహిస్తు ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని తీన్మార్ మల్లన్న టీం సభ్యులు జుల సంతోష్ అన్నారు.బుధవారం రోజున మండలంలోని తర్నం గ్రామంలో గత కొన్ని సంవత్సరం క్రితం మాకు మంచి విద్యాబుద్ధులు నేర్పిన ప్రస్తుత రిటైర్డ్ ఉపాధ్యాయులు భీమన్న ను తర్నం కే గ్రామనికి చెందిన పూర్వ విద్యార్థులు జులా సంతోష్ బానుచందర్ జూలా అడేళ్లు నల్ల ఆడేళ్ళు విశాల్ అశోక్ గంగాధర్ జనార్ధన్లు కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ పదవి కాలంలో నిస్వార్థంగా పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసిన భీమన్న సార్కి అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోర్టు ద్వారా రికవరీ ఐన మస్కాపూర్ హైస్కూల్ కంప్యూటర్లు



**ఖానాపూర్ రూరల్ 19 ఫిబ్రవరి (జనంసాక్షి):** మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో చోరికి గురైన కంప్యూటర్లు కోర్టు ఆదేశాలతో గురువారం పాఠశాలకు పోలీస్ వారు అందించారు. ఈ మేరకు ఖానాపూర్ ఫస్ట్ క్లాస్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ జితిన్ కుమార్ ఆదేశాల మేరకు గత నెలలో సంక్రాంతి సెలవుల్లో 3 కంప్యూటర్లు దొంగలు ఎత్తుకెళ్లారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగానే 3 రోజుల అనంతరము దొంగలు సుర్జాపూర్ పొలాల్లో పడేసి వెళ్ళిపోయారు. పోలీసులు దొరికిన 2 మానిటర్లు,3 సిపియులు, 2 యుపిఎస్లు, 3కీ బోర్డులు, 3 మౌస్ లను కోర్టుకు అప్పగించారు. అడ్వకేట్ బాశెట్టి శివకుమార్ కేసు పూర్వాపరాలను వివరించగా ఈ మేరకు జడ్జి ఆదేశాలు జారీ చేశారు.విడిసి అధ్యక్షులు అడ్వాల శంకర్, ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్లు కోర్టుకు హాజరై కంప్యూటర్లను తీసుకున్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలో పాల్గొన్న తెలంగాణ వెంకటేశ్వర్రావు



**మహా ముత్తారం ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** మహా ముత్తారం మండలానికి చెందిన తెలంగాణ వెంకటేశ్వరరావుకుత్బుల్లాపూర్ నియోజకవర్గం,బాహుదూర్పల్లి పరిధిలోని ఇందిరామ్మా కాలనీ మేయిన్ రోడ్డు అండ్ బహదుర్పల్లి గ్రామ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా స్థానికులు ఏర్పాటు చేసిన వేడుకలో ఈరోజు ముఖ్య అతిథిగా ఎలుగారి శ్రీనివాస్ పటేల్ తెలంగాణ వెంకటేశ్వర్రావు పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వెంకన్న మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ అంకితభావం, మచ్చ లేని వ్యక్తిత్వం ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని, దేశాన్ని అనేక మంది రాజులు పరిపాలించినప్పటికీ ఈ లక్షణాలు శివాజీని గొప్ప రాజుగా చేశాయని అన్నారు. సద్గుణ సంపన్నుడుగా పేరొందిన మహా రాజుల్లో శివాజీ ఒకరు అని పేర్కొన్నారు. సర్వమతాలను సమానంగా చూస్తూ స్త్రీలు, పిల్లలు, వృద్ధులను గౌరవించడంలో తనకుతానే సాటిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పరశురాం గౌడ్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**భూపాలపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** ఫిబ్రవరి 21, 22, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారు . జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కుమార్ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన గోడపత్రికను బుధవారం నాడు ఆవిష్కరిస్తూ మాట్లాడుతూ జిల్లా నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాల్సింది పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నాం బోర్డు ఎగ్జామ్ రాసే ప్రతి ఒక్క విద్యార్థి కి ఈ టాలెంట్ టెస్ట్ ఒక అనుభవంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులు కూడా ఇవ్వబడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు వికాస్, యశ్వంత్, శ్రావణి , అస్త్ర, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి పేదవిద్యార్థులకు చేయూతనిద్దాం



**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి19,(జనంసాక్షి) :** పద్మశాలికుటుంబ పేద విద్యార్థులకు ఆర్థిక ,మౌలిక సదుపాయాలు కలిపించి వారి భవిష్యత్తుకు పునాది వేద్దామని తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బూర ఉమా శంకర్ అన్నారు. బుధవారం స్థానిక విశ్వేశ్వరయ్య సంఘ భవన్‌లో నూతన సంవత్సర కాలసూచికను నిర్మల్ ఆర్,బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆశోక్ కుమార్ తోకలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలిల సంఘ అభివృద్ధికి రాష్ట్ర వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు ,మ్యారేజ్ బ్యూరోలు,ఏర్పాటు చేశామని,జిల్లాలో కూడా అదే తరహాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు, జిల్లాలో ఆర్థికంగా చాలామంది పద్మశాలి కుటుంబాలు వెనుకబడి ఉన్నాయని,వారి అభివృద్ధికి, సహకరిద్దామని అన్నారు. ఈకార్యక్రమంలో కుల సోదరులు, ఉద్యోగులు,పాల్గొన్నారు.

## రెండు రోజుల సమ్మక్క సారక్క జాతర

◆ అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకోవాలి



**మహా ముత్తారం ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** అతి పెద్దగా జరిగే సమ్మక్క సారక్క జాతర మేడారంలో కాకుండా గ్రామాలలో కూడా గ్రామ ప్రజలు అనవాయతుగా చేస్తున్న సమ్మక్క సారలమ్మ మినీ జాతర్లను ఎంతో వైభవంగా జరుపుకోవడానికి గ్రామ ప్రజల ముందు ఉంటున్నారు. బుధవారం మండలంలోని బోర్ల గూడెం గ్రామంలో రెండు రోజులు సమ్మక్క సారక్క జాతర జరపనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. బుధవారం వనంతో పాటు సమ్మక్క, గురువారం సార్లమ్మ గద్దెకు వచ్చి ఉంటారని తెలిపారు. చుట్టు గ్రామాల ప్రజలు పాల్గొని వారి వారి ముక్కులు చెల్లించుకుని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోర్ల గూడెం గ్రామవాసులు కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో యూత్ కీలకం

◆ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్



**నర్సంపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** తెలంగాణ.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ విభాగం కీలకమని నర్సంపేట నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ బుధవారం అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 16నుండి 18వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్‌లో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నాకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించి, మూడు రోజుల పాటు హైదరాబాదులో జరిగిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన జనహృదయనేత నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట శాసన సభ్యులు మాధవరెడ్డి నా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్‌లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారేనని శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మాట్లాడిన మాటలని ఆయన గుర్తు చేశారు, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి దివేది జీ, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాలీద్ అహ్మద్ జీ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్, యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులను, తీసుకోవడం జరిగిందని అన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**చిట్యాల ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ఉత్తమమైన వ్యక్తిత్వంతో, తను నమ్మిన భవాని మాత ఆశీస్సులతో మరాఠా సామ్రాజ్య స్థాపనకై పూనుకొని, హిందూ రాజ్యాన్ని దశ దిశల వ్యాపింపజేసిన పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుర్ర వెంకటేష్ గౌడ్, శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడారు. మొఘల్ చక్రవర్తులు ఈ దేశంలో హిందూ దేవుళ్ళ గుళ్లను కూల్చుతూ హిందూ మహిళలను అమ్మాయిలను బలాత్కారం చేస్తూ మన హైందవ ధర్మం పైన దాడి చేస్తున్న వేళ తల్లి జిజియా బాయ్ ప్రేరణతో పెరిగిన చత్రపతి శివాజీ మహారాజ్ మొఘల్ చక్రవర్తులకు ఎదురు తిరిగి పోరాడిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. హిందూ దేవాలయాలకు అండగా హిందూ మహిళలకు రక్షణగా నిలిచి చరిత్ర లో గొప్ప జాతీయవాదిగాహిందూ ధర్మ రక్షకుడిగా నిలిచాడన్నారు. మహిళలంటే అపారమైన గౌరవం ఉండే చత్రపతి శివాజీ మహారాజ్‌ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, గజనాల రవీందర్, గుండ సురేష్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు తిగల జగ్గయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్, కల్వచర్ల కిషోర్ ,సాద సదానందం, అనుప మహేష్, కుసుంబ సుందర్, కెంసారపు ప్రభాకర్, చింతల రాజేందర్, మహేందర్, బుర్ర అభిజ్ఞ పాల్గొన్నారు.

## బిసి సంఘాల మద్దతు కోరిన స్వతంత్ర అభ్యర్థి వై సాయన్న



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి19,(జనంసాక్షి) :** ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేస్తున్న తెలంగాణ ఉద్యమ కారుడు యాటకారి సాయన్న ముదిరాజ్ బుధవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ తిన్మార్ మల్లన్న, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. తాను బీసీ బిడ్డనని,తెలంగాణ ఉద్యమంలో కిలకంగా పనిచేశానని ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేశానని, తనగెలుపుకు బిసి సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు.బీసీ మహాసభ, రాష్ట్ర కార్యదర్శిగా బిసిల కొరకు అనేక ఉద్యమాలు చేశానని బిసి బిడ్డగా బిసిలందరు ఒక్కటై తనను గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా బిసి సంఘ నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులకె మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు,బుజ్జరి విద్యాసాగర్, మ్యాడాజి శ్రీహరి, బియ్యసాగర్, చాంద్బాషా,అనిల్ చారి, ముల్కలసాయన్న తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**తొర్రూరు టౌన్ ,(జనంసాక్షి) :** సగర తాపీ మేస్త్రి కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ నూతన కమిటీ అధ్యక్షునిగా సోమ హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మార్క అరుణ్ కుమార్, కోశాధికారిగా బైన అనిల్, ఉపాధ్యక్షులుగా మొగిలి మల్లేశం, సంయుక్త కార్యదర్శులుగా నీలం పెద్ద లక్ష్మయ్య, కల్లూరి నరసింహారావు లు బుధవారం డివిజన్ కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు సోమ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తాపీ మేస్త్రీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,మాపై నమ్మకంతో ఎన్నుకున్న తాపీ మేస్త్రీల సభ్యులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీని సగర సంఘం రాష్ట్ర కోశాధికారి వండ్లకొండ కుమారస్వామి,సగర (ఉప్పర) కులానికి చెందిన తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై నలముల శంకర్, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్, సంఘం సభ్యులు పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు సోమ సత్యం, సోమ సాంబయ్య, వేముల వెంకన్న,దుంపల సమ్మయ్య,గుంజి నరసింహులు, మేస్త్రి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరం



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మండల కేంద్రంలో శంకర కంటి ఆసుపత్రి, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. చెన్నారావుపేట గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి 126 మంది కంటి సమస్య ఉన్న వాళ్ళు హాజరయ్యారు. ఇందులో నుండి కంటి చూపు లోపం వున్న వాళ్ళు 62 మందిని గుర్తించి కంటి ఆపరేషన్ నిర్వహించడానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరిని హాస్పటల్ యాజమాన్యం వారు హైదారాబాద్ లోని శంకర హాస్పటల్‌కి బస్‌లో తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల మెడికల్ ఆఫీసర్ సరోజ, స్థానిక పంచాయితీ కార్యదర్శి సురేష్ రెడ్డి, ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం మేనేజర్ రామ్మూర్తి, నర్సంపేట కో ఆర్డినేటర్ పాలడుగుల శివ, నెక్కొండ కో ఆర్డినేటర్ కొమ్మాలు, ప్రగతి సేవా సమితి రీజినల్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, ఫైనాన్స్ మేనేజర్ బరిగెల రాజ్ కుమార్, వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విగ్రహ స్థాపన భూమి పూజలో ఉద్రిక్తత

◆ పూజను అడ్డుకున్న పోలీసులు





**మంచిర్యాల, 18 ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల కేం ద్రంలో బీజేపీ నాయకులు వెరబెల్లి రఘు నాథ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరా జ్ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ చేయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. నేపథ్యంలో పోలీసులకు, బీజేపీ నాయకులకు తోపులాట జరిగింది. రఘునాథ్ వెరబె ల్లి , పోలీసుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది .ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు రఘునాథ్ మాట్లాడుతూ.హిందూ సామ్రాజ్య స్థాపన కోసం ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎనలేని కృషి చేశారని యువతకు ఆదర్శంగా నిలిచిన ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడం శోచనీయ మని పేర్కొన్నారు. ఇంతకు ముందు వేరే చోట విగ్రహ ప్రతిష్ఠాపన చేద్దాం అంటే 21 మందిపై కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ఇవాళ ఇక్కడ విగ్రహ స్థాపనకు భూమి పూజ చేద్దాం అంటే ఇక్కడ కూడా పోలీసులు అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఉగాది రోజున శివాజీ మహరాజ్ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ చేస్తామని ఆయన తెలిపారు. యువతకు ఐకాన్‌గా ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పెట్టడానికి వ్యతిరేకిస్తున్నారంటే హాజీపూ ర్ మండలం భారతదేశంలో ఉందా అని ఆయన ప్రశ్నించారు.

# శివాజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి





**లక్షెటిపేట,ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మంచిర్యాల బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మొగలుల బారినుండి భారతదేశాన్ని కాపాడడంలో శివాజీ విజయాన్ని సాధించారని, ఆయన ధైర్య సాహసాలకు ప్రతిగా నిలిచారని అన్నారు. ఆనాడు శివాజీ మహారాజ్ చెప్పిన మాటలు నేటికీ స్ఫూర్తిదాయకమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిషనర్‌కు ఘనంగా సన్మానం

◆ వాకర్స్ అసోసియేషన్



**మంచిర్యాల ప్రతినిధి,(జనంసాక్షి) :**నూతనంగా ఇటీవలే బదిలీపై మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్‌గా వచ్చిన శివాజీని రాముని చెరువు వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. బుధవారం నాడు మంచిర్యాల వాకర్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని కార్యదర్శి పూదారి నరసయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓరం రాధాకృష్ణ, సలహాదారులు కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి రాజన్న శంకర్ కె.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు .

# అన్నదాలకు అండగా ఉండాలని ప్రజలకు పిలుపు

◆ ఆర్గనైజర్ల వందల కోట్ల అక్రమాల పైన విచారణ చేపట్టాలని డిమాండ్



**నూగూర్ వెంకటాపురం ఫిబ్రవరి 19(జనంసాక్షి):**అన్నదాతలకు అండగా నిలవడం సమాజ సామాజిక బాధ్యత అని మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన వాజేడు మండలంలోని ఆరుగుంట పల్లి, వెంకటాపురం మండలం లోని రాచపల్లి, మొట్లగూడెం గ్రామాల్లో సాగు చేసిన మొక్క జొన్న పంటలను క్షేత్ర పరిశీలన చేశారు.ఆరుగుంటపల్లి రైతులు గత సంవత్సరం నుండి సింజెంట మొక్కజొన్న సాగు చేస్తూ దిగుబడి రాక నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు అని అన్నారు. గత ఏడాది ఇదే విత్తనం వేసి దిగుబడి రాక నష్టపోతే నష్టపరిహారం ఇవ్వలేదని వాపోయారని అన్నారు. ఈ ఏడాది కూడా రైతులు వేయబోమని చెప్పినప్పటికి దిగుబడి రాకపోతే నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చినట్టు ఆయన తెలియజేసారు. బహుళ జాతి మొక్క జొన్న విత్తన కంపెనీల ఏజెంట్ల మాటలు నమ్మి మొక్కజొన్న పంటలు వేసి తీవ్రంగా నష్టపోయమని రాచపల్లి, మొట్లగూడెం రైతులు తెలిపినారని అన్నారు. రాజకీయ పార్టీల ముసుగులో ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలను మోసం చేస్తూ రాజకీయాల్లో కొనసాగడం సిగ్గు చేటన్నారు. రాజకీయాలను వ్యాపారాలుగా మార్చుకొని పబ్బం గడుపుతు న్నట్లు మండిపడ్డారు. బాండ్ వ్యవసాయం అని నోటి మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతులకు కంపెనీ నియమ నిబంధనల ప్రకారం నేరుగా రైతు ఖాతాలోనే వేయాలని డిమాండ్ చేశారు. ఆర్గనైజర్ల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు.మొక్క జొన్న కుంభకోణం పైన సమగ్రవిచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ని కోరారు . రెండు మండలాల్లోని మొక్కోజొన్న రైతులు కలిసి కట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. నాయకులు కుంజ మహేష్, పాయం రాంబాబు, ప్రవీణ్, పర్శిక సురేష్ మొక్కజొన్న రైతులు ఉన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి19,(జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు పట్టణంలోని మంజులాపూర్, నిర్మల్ మండలంలోని నిలాయి పేట్,లో ఘనంగా నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని, వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా పార్టీ నాయకులు, శివాజీ ఉత్సవ సమితి సభ్యులు పట్టణంలోని శివాజీ చౌక్ నుండి ప్రధాన రాహదారి గుండా అంబెడ్కర్ బొమ్మ వరకు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు పాటిపడి, 17 సంవత్సరాల పిన్న వయసు లోనే మొఘల్ సామ్రాజ్యంను గడగడలాడించిన శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలనీ సూచించారు. దేశం కోసం ధర్మం కోసం తన చివరి ఊపిరి వరకు పోరాటం చేసిన మహనీయులు అని కొనియాడారు . ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు అయ్యన్నగారి భూమయ్య,. మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేపీ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు చిన్నయ్య, బీట్లింగ్ నవీన్, సాదం అరవింద్, నరేందర్, శంకర్ పతి, తో పాటు పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**నూగూర్ వెంకటాపురం ఫిబ్రవరి 19(జనంసాక్షి):** వెంకటాపురం మండలం కేంద్రంలో ఆర్ఎంబి విశ్రాంతి భవనం ఆవరణంలో ఆదివాసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.భద్రాచలం కేంద్రంగా ఆదిమ జాతుల ,న్యాయ కళాశాల కోసం మరో న్యాయ పోరాటంలో భాగంగా మార్చి 9న వెంకటాపురం మండల కేంద్రం కాపేడ్ గ్రౌండ్‌లో ఆదివాసి న్యాయ నిపుణులు,ఆదివాసీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసే సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు .ఈ కార్యక్రమంలో జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంత అడవి బిడ్డల విద్యారంగంలో ముందుకు రాణించాలని,ప్రత్యేక దృక్పథంతో సుమారు నాలుగు దశాబ్దాలుగా అడవి బిడ్డలుగా ఆలు పెరగని పోరాటాలు కొనసాగించిన ఘనత గొండ్వాన సంక్షేమ పరిషత్ దకిందనిఅయన అన్నారు.ప్రత్యేక ఆదిమ జాతుల సంక్షేమాన్ని అభివృద్ధిని మనస్ఫూర్తిగా కాంక్షించిన ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ గిరిధర్, ఐఏఎస్ జి.ఎస్.పి పోరాటాలను గుర్తించి ఆదిమ విద్యార్థులను మరింత విద్య రంగంలో వెన్ను దన్నుగా నిలిచారని గుర్తుచేశారు.ఉద్యోగ రంగంలో ఆదివాసులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ఆనాటి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జీవో నెంబర్ 3 అమలు పరచాలి ప్రత్యేక కృషి చేసిన ఘనత ఆనాటి కలెక్టర్ శ్రీ ఏ గిరిధర్ దక్కిందని అన్నారు.భద్రాచలంలో జూనియర్ డిగ్రీ కాలేజీలలో 6%శాతం రిజర్వేషన్,జీవో నెం 267 ద్వారా 100% అమలుకు నోచుకుందని ఆయన అన్నారు. అప్పటి ఐటీడీఏ పీవో ప్రవీణ్ ప్రకాష్ ఐఏఎస్ అప్పటి జిల్లా కలెక్టర్ వారి యొక్క ప్రత్యేక దృష్టి వల్ల భద్రాచలం కేంద్రంలోని డి ఎడ్ బి.ఎడ్ కళాశాలలు వచ్చాయని అన్నారు.విద్యార్థులకు స్వయంపాలన హాస్టల్స్ కూడా 1996,2017 కొనసాగుతున్నాయని ఆయన గుర్తు చేశారు.ఆదిమ జాతులకు మరింత చైతన్య రాణించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ లా తీర్చిదిద్దేందుకు,భూభాగంలో భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, బొచ్చ నరసింహారావు, కాక శేఖర్,జయబాబు,కారం రాజబాబు,పర్శిక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలి

◆ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ,(జనంసాక్షి):** గ్రామదేవతల దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో గత రెండు రోజులుగా పండుగ వాతావరణంలో శ్రీలక్ష్మీ, భూలక్ష్మీ (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్స వ వేడుకలు నిర్వహిస్తుండగా బుధవారం మధ్యాహ్నం జరిగిన ప్రతిష్ఠాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్థులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామదేవతల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీలక్ష్మీ, భూలక్ష్మీ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకా ంక్షించారు.గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ల తనిఖీ

- రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి
- వరంగల్ విద్యుత్ చీఫ్ ఇంజనీర్ కే రాజు చౌహాన్



**కొత్తగూడ, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ గంగారం మండలాల సబ్ స్టేషన్లను తనిఖీ చేసిన కే రాజు చౌహాన్ చీఫ్ ఇంజనీర్ వరంగల్ అనంతరం మాట్లాడుతూ మండల పరిధిలోని కొత్తగూడ, సాదిరెడ్డిపల్లి, పెగడపల్లి విద్యుత్ ఉప కేంద్రాలను గంగారం విద్యుత్ ఉప కేంద్రంను తనిఖీ చేయడం జరిగింది. విద్యుత్ హెచ్చుతగ్గుల గురించి తెలుసుకొని వోల్టేజ్ ప్రాబ్లమ్స్ లేకుండా రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని స్థానిక విద్యుత్ అధికారులకు సూచనలు చేశారు.వోల్టేజ్ ప్రాబ్లమ్స్ ని అధిగమించడానికి మండలంలో ఏర్పాటు చేస్తున్న 600 కెవిఏఆర్ లైన్ కెపాసిటర్స్ ను సాదిరెడ్డిపల్లి,ఓటాయి గ్రామాలలో ప్రారంభించారు. కొత్తగూడ విద్యుత్ ఉపకేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తులను పర్యవేక్షించి నాణ్యతతో కూడిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.గంగారం మండలంలోని చింతగూడెం గ్రామంలో రైతులతో సమావేశం జరిపి వారికి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ ఏడీఈకి సూచనలు అందించారు. రైతులందరూ విద్యుత్ మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు బిగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆటో స్టార్టర్లు తొలగించాలని అన్నారు. ఇంజనీర్లకు విద్యుత్తు సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి విజయ్ డిఈ ఆపరేషన్ మహబూబాబాద్, కవిత ఏడిఈ, సురేష్ ఏఈ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆట వస్తువులు పుస్తకాల అందజేత




**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉరుసుబుట్ట సమీపంలో గల జ్యోతి రావు పులే స్కూల్‌లో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ప్రేమలత, లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు 20,000 వేల రూపాయల విలువగల ఆట వస్తువులు, గ్రామర్ పుస్తకాలు పిల్లలకు ఉచితంగా అందించారు, వస్తువులను డిస్ట్రిక్ జీఎస్టీ చైర్మన్ లయన్ రేవూరి రమణ రెడ్డి అందించారు,లయన్ గుమ్మడవల్లి సత్యనారాయణ, ప్రసిడెంట్ లయన్ డాక్టర్.రాజేశ్వరి, హెచ్ ఎన్ కే గోల్డ్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్.కమల ప్రపుల్ల ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్. సురేష్ జెడ్ సి లయన్ మార్గం ప్రభాకర్, కల్యాణి, లయన్ గండి సమ్మయ్య,లయన్.విష్ణువర్ధన్, లయన్ లత ,స్కూల్ ప్రిన్సపాల్ లయన్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

# పట్టభద్రులూ వైఎస్ఆర్ కు పట్టం కట్టండి

- ట్రస్మా భీమదేవరపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రచారం
- యాదగిరి శేఖర్ రావుకు మద్దతుగా ప్రైవేట్ ఉపాధ్యాయులు



**భీమదేవరపల్లి,జనవరి 19(జనంసాక్షి) :**మండలంలోని ముల్కనూర్ గ్రామంలో బుధవారం భీమదేవరపల్లి ట్రస్మా మండల శాఖ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలుస్తూ, ఇండిపెండెంట్ అభ్యర్థి ట్రస్మా స్టేట్ చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుడు ఎమ్మె ల్సీ అభ్యర్థికి అండగా అన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఏకపక్షంగా ప్రచారం చేస్తూ, ఆయన గెలుపుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఎమ్మెల్సీ మండల కన్వీనర్ వేరే యాదగిరి, కో.కన్వీనర్ కొండపత్రి రాజేశం పాల్గొన్నారు.

# అంబటిపల్లిలో చత్రపతి శివాజీ జయంతి బైక్ ర్యాలీ



**మహదేవపూర్, ఫ్రిబవరి19 (జనంసాక్షి) :**మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గ్రామంలోని శివాజీ సైనికులంతా మెడిగడ్డ అంబేద్కర్ విగ్రహం నుండి శివాజీ శోభయాత్ర బైకు ర్యాలీని నిర్వహించారు. శివాజీ త్యాగాలను వారియుద్ధ పరాక్రమాలను వర్క్ చేస్తూ నినాదాలతో శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని శివాజీ సైనికులంతా పాల్గొన్నారు.

# ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగివుండాలి

- పి.వి.మనోహార్ రావు



**భీమదేవరపల్లి,ఫిబ్రవరి 19(జనంసాక్షి) :**ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగివుండాలి" దైనందిన జీవితంలో ఎన్నో వ్యాపకాలతో సతమతవున్న ప్రజలకు ఉపశమనాన్ని కలిగించే అంశం ఆధ్యాత్మిక చింతన అని మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.సోదరడు వంగర గ్రామ కైలాస కల్యాణి క్షేత్రం శాశ్వత చేర్మన్ పి.వి.మనోహార్ రావు అభిప్రాయపడ్డారు. భీమదేవరపల్లి మండలం వంగర కైలాస కళ్యాణి క్షేత్రంలో మంగళవారంనాడు రాత్రి గ్రామ పెద్దలు పాల్గొన్న సమావేశంలో ఆలయ పరిస్థితుల గురించి చర్చించారు.ప్రతిరోజూ ఉదయం సాయంత్రం స్థానిక దేవాలయాల సందర్శన వల్ల ఆధ్యాత్మిక చింతన కలుగుతుందన్నారు. గత ముప్పై సంవత్సరాల కాలంగా అహర్నిశలు ఆలయ అభివృద్ధికి శ్రమించడమే కాక ఆర్థిక వనరులను కూడా వెచ్చించిన సంగతి గుర్తుచేశారు.వయో భారం వలన ప్రతిసారీ వంగర గ్రామానికి వచ్చే అవకాశం లేనందున ఆలయ నిర్వహణ భాద్యతలు గ్రామస్థులు చేపట్టాలని కోరారు. అన్ని కులాలకు చెందిన పెద్దలతో రాజకీయాలకు అతీతంగా దేవాలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని దేవాలయ ప్రాశస్త్యం నలుదిశలా వ్యాప్తి చేయాలని మనోహార్ రావు కోరారు. శివ రాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని గ్రామస్థులను కోరారు. గత యేడాదిన్నరగా సుమారు మూడున్నర లక్షల స్వంత వనరులను దేవాలయ అభివృద్ధికి ఖర్చు చేసినట్టు తెలిపారు. ఇందలో ప్రధానమైనవి టేకు డోర్లు,నీటి వసతి వాటర్ టాంకు,పైపులైన్ ,చెట్ల కొరకు డ్రిప్, దేవాలయం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు లాంటివి ముఖ్యమైనవని తెలిపారు. అంతకు ముందు సమావేశం ఉద్దేశాన్ని పి.వి.మదన్ మోహన్ వివరిస్తూ తొంభై సంవత్సరాల వయసులో కూడా గ్రామాభివృద్ధితో దేవాలయ అభివృద్ధి కాంక్షిస్తూ వారం రోజులుగా వంగరలో వుండి అభివృద్ధి కార్యక్రమాలు నాన్న గౌ.పి.వి.మనోహార్ రావు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వీరికి చేదోడుగా పి.వి.కిరణ్ కుటుంబానికి దూరంగా వంగరకు రావడం జరిగింది... అభివృద్ధి నిరంతరమని గ్రామస్థుల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ఆలయ అభివృద్ధి మరింత క్రుషి చేయాలని కోరారు.మనం ఎంత సంపాదించిన దైవ చింతన కొరకు కొంత ఖర్చు చేస్తే మానసికంగా శాంతి లభిస్తుందని అన్నారు. కాబట్టి దేవాలయ అభివృద్ధికి ఆర్థిక హార్థిక చేయూత కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు దేవాలయ అభివృద్ధికి నిరంతర క్రుషి చేస్తామని గ్రామస్థులు మనోహార్ రావు కి హామియిచ్చారు. ఈ సమావేశంలో ఆర్.వెంకటరెడ్డి, రమేశ్,ప్రభాకర్,వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి,చెప్యాలా రాం చంద్రారెడ్డి, మారెం సతీష్,బుచ్చిరెడి,మల్లారెడ్డి మొండయ్య, చంద్రారెడ్డి,లక్ష్మీనారాయణ, ప్రభుతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపిద్దాం

- డిసిసి అధ్యక్షులు కె శ్రీహరి రావ్



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి19,(జనంసాక్షి) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్మల్ నియోజకవర్గం ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని తెలిపారు. ఏడాదిలో 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని పేర్కొన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ ,సాంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,మాజీ జెడ్ పిటి సి పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మలారెడ్డి ,దేవరకోట ఆలయ కమిటీ చైర్మన్ కొండా శ్రీనివాస్ ,సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గంగోని భూరాజ్ ,మాజీ మునిసిపల్ ఛైర్మన్లు గండ్రత్ ఈశ్వర్ ,అప్పాల గణేష్ ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతూ రాజేందర్ ,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమర సింహా రెడ్డి,పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను ,డీసీఎంఎస్ చైర్మన్ అయిర నారాయణ రెడ్డి, చైర్మన్ ధర్మాజి రాజేందర్ ,పీసీసీ రాష్ట్ర కార్యదర్శి అజార్ ,మాజీ ఎంపీపీ సాధ సుదర్శన్ , అధ్యక్షులు జునైద్ మెమన్, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ మతీన్,మండల పార్టీ అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ దందాలపై కాటారం పోలీసులు ఉక్కు పాదం

- పిడిఎస్ బియ్యం, గుడుంబా, ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**కాటారం,(జనంసాక్షి) :** కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ దందాల పై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. గత వారం రోజుల ను ండి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం, అనుమతి లేని ఇసుక ట్రాక్టర్లు, గుడుంబా స్థావరాలపై విస్తృత తనిఖీలు చేపడుతూ అసాంఘిక కార్యకలా పాలపై ప్రత్యేక దృష్టి సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా, గుడుంబా, రేషన్ బియ్యం పై తనిఖీలు చేపట్టి వాహనాలను సీజ్ చేయాలని ఉత్తర్వులు రావడంతో కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ నాగార్జున రావు పర్యవేక్షణలో ఎస్సై అభినవ్ ప్రతిరోజు మండల పరిధిలో విస్తృతంగా తనిఖీలను చేపట్టారు. బుధవారం పిడిఎస్ బియ్యం అక్రమ ంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్సై అభినవ్, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా బొప్పారం క్రాస్ వద్ద మాటువేసి టాటా ఏసీ ట్రాలీలో పిడిఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్న డ్రైవర్ మంతెన రమేష్, బియ్యం కొనుగోలు చేసిన తాళ్లపల్లి సమ్మయ్యలను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అభినవ్ పేర్కొన్నారు. అలాగే ఎలాంటి అనుమతి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తున్న తాళ్ల శేఖర్, డ్రైవర్ సారయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# మన స్థాపంతో ఒకరి ఆత్మహత్య



**గణపురం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):**మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ రామప్ప కాలనీలో చెందిన సింగరేణి ఉద్యోగి గ సి గంటి తిరుపతి ఉద్యోగం చేయడానికి ఆరోగ్య సహకరించుట లేదని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి గసిగంటి లక్ష్మి వివరాల ప్రకారం తన భర్త ఉద్యోగం చిన్న కొడుకు అయినా తిరుపతికి 2019లో సింగరేణిలో ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం కేటీకే 8 వ గనిలో చేస్తు రామప్ప కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో పలుమార్లు ఉద్యోగం చేయడానికి ఆరోగ్యం సహకరించటం లేదని తన భార్య మౌనిక పడుకున్న అర్ధరాత్రి సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయాడు . మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## స్టోర్స్ మజ్దూర్లకు పదోన్నతులు కల్పించాలి

**నస్పూర్, ఫిబ్రవరి 19, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు గనులలోని స్టోర్లలో పని చేస్తున్న మజ్దూర్లకు స్టోర్స్ ఇష్యూడ్ మజ్దూర్ పదోన్నతులు కల్పించాలని హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య,సెక్రటరీ అనిల్ రెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాల కాలం నుండి సుమారు 50 మంది జనరల్ మజ్దూర్ కార్మికులు పిట్ స్టోర్స్‌లో మెటీరియల్ ఇష్యూడ్,ఇతరత్రా అన్ని పనులు, అధిక పని గంటల విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రమోషన్ మాత్రం ఇవ్వడం లేదని తెలిపారు.వర్క్ షాప్ స్టోర్స్‌లో మాత్రమే స్టోర్స్ ఇష్యూడ్ మజ్దూర్లుగా పదోన్నతులు కల్పిస్తున్నారని,గనులలో పిట్ స్టోర్స్ లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్ కార్మికులకు కూడా స్టోర్స్ ఇష్యూడ్ మజ్దూర్ లెటర్లను ఇవ్వాలన్నారు.

## ప్రయాణికుడికి సెల్ ఫోన్ అప్పగింత



**ఖానాపూర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :**బస్సులో సెల్ ఫోన్ వదిలేసుకున్న ప్రయాణికుడికి తిరిగి సెల్ ఫోన్ అప్పగించి ఆర్టీసీ ఉద్యోగులు ఔదార్యాన్ని చాటుకున్నారు. బుధవారం నిర్మల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో మెట్పల్లి నుండి ఖానాపూర్ ప్రయాణిస్తున్న ప్రయాణికుడు తన సెల్ ఫోన్ బస్సులో వదిలేసుకున్నాడు. వెంటనే గమనించిన కండక్టర్ ఖానాపూర్ బస్సు స్టేషన్ కంట్రోలర్ రమణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ప్రయాణికుడిని రప్పించి సెల్ ఫోన్‌ను అప్పగించారు. ఆర్టీసీ ఉద్యోగుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.

## పంచాయితి కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

- యూనియన్ అధ్యక్షుడు తండాల ఆంజనేయులు



**తొర్రూరు టౌన్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :**మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పూర్ణచందర్ రెడ్డికి యూనియన్ అధ్యక్షుడు తాండాల ఆంజనేయులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులు దిగిపోయి నేటికీ 14 నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు పాత బకాయిలు విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శులు వారి యొక్క జేబుల నుండి ఖర్చు పెడుతున్నారని ఆ ఖర్చు పెరిగిపోయి నేడు కార్యదర్శిల కుటుంబం వెళ్లదీయడానికి ఇబ్బందిగా ఉందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నిశాంత్, పుల్లూరి కార్తీక్, ప్రభు, శేఖర్, శ్రీకాంత్, శ్రావణి, నీరజ, శోభ, లెనిన్, సతీష్, సుమన్, రాజు, రాజమణి, పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపరాదు

- ఆర్కేపి ఎస్ఐ జి. రాజశేఖర్




**రామకృష్ణాపూర్,(జనంసాక్షి):** మద్యం సేవించి వాహనాలు నడ పరాదని, వాహనాలు నడిపి జీవితాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకో కూడదని, తమకోసం కుటుంబం ఇంటి వద్ద ఎదురు చూస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై రాజశేఖర్ అన్నారు. ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన ఏడుగురుని మంచిర్యాల కోర్టులో బుధవారం హాజరు పరచారు. ఫస్ట్ క్లాస్ జిటమెజిస్ట్రేట్ ఉపనిషధ్వని వారికి రెండు రోజులపాటు మంచిర్యా ల ప్రభుత్వ పాఠశాలను శుభ్రం చేయాలని శిక్ష విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు అదుపుతప్పి ప్ర మాదాలకు గురయ్యే అవకాశం ఉందని,మద్యం సేవించి వాహనాలు నడు పుతే ఇలాంటి శిక్షలకే గురవుతారని ఈ సందర్భంగా ఎస్ఐ గుర్తు చేశారు.

## ఓసి కార్మికులకు న్యాయం చేయాలి

- ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మందమర్రి ఏరియా ఆర్కేపీ ఓసీపీలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్కేపీ ఓసీ మూత పడుతుండటంతో కార్మికులు చాలా ఆందోళనకు గురవుతూ, వేరే ఏరియాకి బదిలీ చేస్తారేమో అని భయంతో ఉన్నారని స్పష్టం చేశారు. యాజమాన్యం వెంటనే స్పందించి సరైన విధానం అవలంబిస్తే కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గతంలో గని లేదా ఓసీ కానీ మూత పడుతుందంటే పలాన చోటికి మాన్ పవర్ పంపిస్తాం అని నోటీస్ బోర్డు వేస్తే కార్మికులు అప్లికేషన్ పెట్టుకుంటారనీ, అప్పుడు కంపెనీ అవసరాన్ని బట్టి అందులో సీనియర్ జూనియర్ ప్రకారం చూసి బదిలీ చేసేవారు కానీ ఇప్పటివరకు ఏమీ చెప్పకుండా ఇక్కడే సర్దుతాం అని చెప్పి కార్మికులను మభ్యపెడుతూ ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. వెంటనే నోటీస్ బోర్డు వేసి కార్మికుల డిజిగ్నేషన్ ప్రకారం దరఖాస్తులు తీసుకొని బదిలీ చేయవలసిందిగా ఏఐటీయూసీ యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కానీ బదిలీల విషయంలో పైరవీలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తూ సింగరేణిని ముంచేస్తుందని తెలిపారు. పాత బకాయిలు వసూలు చేయకపోగా, కొత్త గనులు, కొత్త ప్రాజెక్టులు తీసుకురావడం లేదని, అలాగే కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన పనులు అవడం లేదన్నారు. సింగరేణి కంపెనీ పేరుకి లాభాల్లో ఉందని కానీ జీతాలు వేయడానికి బ్యాంకుల దగ్గర అప్పు చేయాల్సి వస్తుం దని చెప్పారు. విజిలెన్స్ అధికారులు దీనిమీద స్పందించాలని కోరారు. ఆర్కేపీ ఓసీ కార్మికుల బదిలీల విషయం జీఎం దృష్టికి తీసుకువెళ్లి గతంలో మాదిరిగా పారదర్శక విధానం జరగాలని కోరారు. లేదంటే కార్మికులు ఆందోళన చేస్తారని హెచ్చరించారు. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, ఆర్కేపీ ఓసీ జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ వెంకటేశ్వర రెడ్డి, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల గుమ్మం వద్దకే న్యాయసేవలు

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ



**భూపాలపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** సామాన్యుల గుమ్మం వద్దకే న్యాయసేవలు తీసుకెళ్లడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చొరవ తీసుకుంటుందని డిప్యూటీ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ, జి. ప్రియాంక తెలిపారు. వేశాలపల్లి గ్రామ చౌరస్తాలో బుధవారం ప్రజలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ వ్యాన్లో వేశాలంపల్లి కి చేరుకున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ బృందం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా వెనకబడిన నిమ్న కులాల వారికీ, మహిళలకు, వయో వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ లక్ష్యం అని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో మార్చి 08 న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కరించబడతాయని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డులతో నిరసన వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యమకారులు

- తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**మంగపేట, ఫిబ్రవరి 19(జనంసాక్షి) :**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు అధికారంలోకి రాగానే ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపి నేటి వరకు కూడా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు గాదె శ్రీనివాసచారి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు (టీయూఎఫ్) మండలశాఖ అధ్యక్షుడు గాదె శ్రీనివాస చారి అధ్యక్షతన విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజముల స్థలం, ఇందిరమ్మ ఇల్లు, 25వేల రూపాయల నెలసరి పెన్షన్, ఫ్రీ బస్ పాస్, హెల్త్ కార్డులు వంటి మొదలగు హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచారని నేటి వరకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ పిలుపు ఇవ్వడం జరిగిందని వారి సూచనలు మేరకు “పోస్టుకార్డుల” ద్వారా ఈనెల చివరిదాకా నిరసనలు తెలుపుతామని శ్రీనివాసచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండలశాఖ అధ్యక్షుడు గాదె శ్రీనివాస చారి, జిల్లా ఉపాధ్యక్షులు కుంట ఏడుకొండలు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్, గూడా వాసుదేవ మూర్తి, లొడంగి లింగయ్య, గొల్లపల్లి శ్రీనివాస్, యాదండ్ల రాజయ్య, గుడిసేవ నాగేశ్వరరావు, లోడే కృష్ణ, ఎస్.కె అఫ్జల్ హుస్సేన్, లొడంగి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

- ఏడిఏ విజయ చందర్



**తొర్రూరు టౌన్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ఎరువుల దుకాణాలలో ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ విజయ చంద్ర అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటుందన్నారు. ఎరువుల షాపులలో అధిక ధరలకు అమ్మి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. యూరియా కొరత లేదని అన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించాలన్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పమన్నారు. ఈ తనిఖీలో తొర్రూర్ వ్యవసాయ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జీఎంను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు



**నస్పూర్, ఫిబ్రవరి 19, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియా నూతన జిఎంగా బాధ్యతలు చేపట్టిన ఎం.శ్రీనివాస్‌ని బుధవారం శ్రీరాంపూర్ బ్రాంచ్ టీబీజీకేఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడారు.రానున్న వేసవికాలంలో అన్ని గనులు,డిపార్ట్మెంట్లలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఏరియాలోని పలు సమస్యలను జిఎం దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన జిఎం త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేష్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్,అన్వేష్ రెడ్డి,కేంద్ర కార్యవర్గ సభ్యులు ఎండి లాల,గడ్డం సుధాకర్, సాదుల భాస్కర్,ఉత్తేజ్ రెడ్డి, జగదీష్, ఫిట్ సెక్రటరీలు వెంకట్ రెడ్డి,రాజు నాయక్,గోపాల్,జయపాల్ రెడ్డి,సతీష్ యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బోథ్‌లో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు



**బోథ్ (సొనల)ఫిబ్రవరి 19(జనంసాక్షి) :**మండలంలోని ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం వివిధ పార్టీలు,యువజన సంఘాల,పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా శివాజీ విగ్రహాలకు పూలమాల వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి తరానికి చత్రపతి శివాజీ స్ఫూర్తిదాయకం అన్నారు. మరాఠా స్వతంత్ర రాజ్య స్థాపకుడు అయినా చత్రపతి శివాజీ మరాఠా యోధుడిగా పరిపాలన అధ్యక్షుడిగా పేరు పొందారని పేర్కొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు


నడికుడ మండలం చర్లపల్లి ప్రైమరీ స్కూల్‌లో శివాజీ జయంతి వేడుకలు


పెద్దవంగరలో యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుక


మంగపేటలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..


గంగారాం మండలం కొమాట్లగూడెంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో..


దస్తూరాబాద్‌మండల కేంద్రంలోని పెర్కపల్లి ప్రాథమిక పాఠశాలలో..


కడెం మండలంలో..


ఖానాపూర్ మండలంలో శివాజీ జయంతి వేడుకలు


చింతలమానేపల్లి మండలంలో అరెకుల సంఘం మండల అధ్యక్షుడు టోంప్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో


దస్తూరాబాద్ మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం నివాళులు అర్పిస్తున్న యూత్ సభ్యులు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మండలంలోని చల్లగరిగేకు చెందిన పొలంపల్లి బిక్షపతి, భార్య పోలంపల్లి నీలమ్మ, ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందింది.కాగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రూ 3000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సాగర సంగం జిల్లా ప్రెసిడెంట్ దేవునూరి చంద్రమౌళి, చల్లగరిగే హైస్కూల్ విద్యా కమిటీ ఎక్స్ చైర్మన్ కనుకుల ప్రభాకర్, సాగర సంగం జిల్లా కోశాధి కారి పొలంపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ దంపతులకు ఘన సన్మానం



**ఖానాపూర్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** నియోజకవర్గ కేంద్రంలోని 2వ వార్డు కౌన్సిలర్ దంపతులు కారింగుల సంకీర్తన సుమన్ లను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని 2వ వార్డులో గల శివాజీ విగ్రహం వద్ద కౌన్సిలర్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాల కాలంలో కారింగుల సంకీర్తన సుమన్ దంపతులు కాలనీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు అడుగులేయటం అభినందనీయం

- హార్టికల్చర్ అధికారిణి కొప్పిరి లావణ్య
- రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ వినియోగించుకోవాలి



**మంగపేట ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** అధిక శ్రమ, అధిక పెట్టుబడి, ఎక్కువ మంది లేబర్స్ తో పనిలేకుండా చేసే సాగునే క్రాప్ ఆయిల్ ఫామ్ సాగు అని హార్టికల్చర్ అధికారిణి కొప్పిరి లావణ్య తెలిపారు. అలాంటి ఆయిల్ ఫామ్ సాగు వైపు మంగపేట రైతులు అడుగులేయటం అభినందనీయమని వారు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద హార్టికల్చర్ అధికారులు, కెన్ బయోసైన్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హార్టికల్చర్ అధికారిని కోప్పిరి లావణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ప్లాంటేషన్ జరిగితే మరిన్ని కొనుగోలు కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. రైతులు పండించిన పామాయిల్ గెలలను ఒక్కటి వదలకుండా ప్రభుత్వమే ప్రకటించిన గిట్టుబాటు ధరకు కెన్ బయోసైన్స్ ద్వారా తామే కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కేన్ కంపెనీ ప్రతినిధులు సాంబశివరావు, అఖిల్, వ్యవసాయ విస్తరణ అధికారిని గాయత్రి , పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లలో అలసత్వం వద్దు

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పన్నుల వసూళ్లలో అలసత్వం వీడాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ సూపర్వైజర్ లు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పేరుకుపోయినటువంటి ఇంటి పన్నులు, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూలు విషయంలో అలసత్వం పహిస్తున్నటువంటి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి, వసూళ్లపై శ్రద్ధ కనబర్చాలన్నారు. భూపాలపల్లి పట్టణంలో ఇప్పటివరకు పన్నుల వసూలు శాతం 45 మాత్రమే ఉన్నందున పన్నుల వసూలు శాతం 100 కోసం కృషి చేయాలని చెప్పారు. సూచించిన కార్యాచరణతో ముందుకు వెళ్లి అందరూ కలిసి పని చేయాలని, పన్ను వసూలు మార్చి 31లోపు 100శాతం వసూలు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలు కూడా వారి ఇంటి పన్నులు, నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు బకాయి లేకుండా చూసుకోవాలని, సంబంధిత పన్ను వసూళ్లకు వచ్చే అధికారులకు సహకరించి, ప్రజలకు సంబంధించిన ఇంటి పన్నులు గాని, నల్ల పన్నులు గాని, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు బకాయి లేకుండా చూసుకోవాలని ఆయన తెలియజేశారు.



## కాకతీయ మహారాజు వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి శ్రేణులు

**తొర్రూరు టౌన్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** ఓరుగల్లు రాజధానిగా చేసుకుని పరిపాలించిన కాకతీయుల వారసులు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం లోని బస్తర్ ప్రాంతంలో స్థిరపడి జగదల్ పూర్ కేంద్రంగా రాజ్య పాలన చేశారని వారి వారసులలో ప్రస్తుతం కాకతీయ మహారాజు కమల్ చంద్ర బాంజ్ దేవ్ వివాహ వేడుకల్లో పాల్గొని బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, గోసేవ తెలంగాణ ప్రాంత సదస్యులు డా. గుమ్మడవెల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత లోక్ కళ తెలంగాణ ప్రాంత కో కన్వీనర్ మంగళంపల్లి శ్రీహరి, బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ ,మాచర్ల ఉదయకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలను సందర్శించిన ఇంటర్నల్ టీం సభ్యులు..

- పదో తరగతి విద్యార్థుల రికార్డుల పరిశీలన



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19(జనం సాక్షి):** చెన్నారావుపేట మండలం లోని పలు హైస్కూల్ పాఠశాలలను ఇంటర్నల్ టీం సభ్యులు సందర్శించారు. బుధవారం చెన్నారావుపేట హైస్కూల్, సిద్ధార్థ హైస్కూల్ పాఠశాలలను ఇంటర్నల్ టీం సభ్యులు మనుపాటి పాపమ్మ, బోయినపెల్లి ప్రభాకరరావుల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో విద్యార్థుల అన్ని సబ్జెక్టుల ప్రాజెక్ట్ రికార్డులను పరిశీలించారు.సబ్జెక్టు ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఇంటర్నల్ టీం సభ్యులు రవి, సంతోష్ కుమార్, కృష్ణమూర్తి, యాకయ్య, కిషోర్, రజిని, రవీందర్, సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమిక వ్యాధులపై స్పెషల్ డ్రైవ్



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 19, (జనంసాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల యంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్స్, ఎన్హెచ్ఎం డిస్టిక్ డాటా మేనేజర్ తో అసంక్రమిక వ్యాధుల ప్రత్యేక డ్రైవ్ గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్లి హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కార్యకర్తలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జూమ్– మీటింగ్ నిర్వహించారు. ఈనెల20 తారీకు నుండి మార్చి 31 (40) రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన మధుమేహము, హైపర్ టెన్షన్, క్యాన్సర్లపై 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని కోరారు. ఇప్పటివరకు 76 శాతము స్క్రీనింగ్ చేశామని మిగిలిన 24% లక్ష్యాన్ని ప్రత్యేకమైన డ్రైవ్‌లతో 100% చెయ్యాలని డాక్టర్లకు మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్కు, ఆరోగ్య కార్యకర్తలకు తెలిపారు.

# తాగునీరు, విద్యుత్ సరఫరాపై దృష్టి సారించాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** వేసవిలో మంచినీరు సమస్య లేకుండా చూడాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మిషన్ భగీరథ, విద్యుత్, ఎంపిడిఓలు, ఎంపిఓలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మంచినీటి సరఫరా పరిస్థితిని ఎంపిడివోలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ పైపులైన్లను క్రమం తప్పకుండా పరిశీలించి, ఎక్కడైనా మరమ్మతుల అవసరం ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ, పట్టణాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నా ప్రత్యామ్నాయంగా సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ సమస్య వస్తే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన 1912 కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని, అట్టి ఫిర్యాదు జిల్లాకు చేరుతుందని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫీడర్ వారిగా విద్యుత్ వినియోగం వివరాలు నమోదు చేయాలని, వేసవి ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ సీఈ మల్చూర్ నాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, డిపిఓ నారాయణ రావు, అన్ని మండలాల ఎంపీడీఓలు, విద్యుత్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

మహా శివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహాశివరాత్రి వేడుకలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, ఇరిగేషన్, మత్స్య, విద్యుత్, ఆబ్కారీ, సింగరేణి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26న కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహా శివరాత్రి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజల ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం కృషి

● మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్



**పర్వతగిరి ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. నిరంతరం ప్రజల బాగు కోసం పనిచేసే ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలు అండ గా ఉండాలని శ్రీనివాస్ నాయక్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మైనార్టీ మహిళ నాయకురాలు ఎండి సుల్తానా, సీనియర్ నాయకులు ధోనికి కొము రయ్య, అతి కుమారస్వామి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, మాజీ సర్పంచ్ వెంకట రామ నాయక్, ఎస్సీ సెల్ నాయకులు కనకరాజు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మల్క కొమురయ్యను ఎమ్మెల్సీగా గెలిపిద్దాం

● ఖానాపూర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ కుమార్ యాదవ్

**కడెం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్, కడెం మండలంలో బుధవారం ఖానాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మహేందర్ తో కలిసి కడెం మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించరు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్యను గెలిపిద్దామని, అభివృద్ధికి తోడు పడదాం అని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొడిమ్యాల లక్ష్మణ్, ఉపేందర్, వెంకటేష్,మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు రవీందర్, అనిల్ రావు,సత్తన్న యాదవ్,రవీందర్ రెడ్డి, లింబాద్రి, కృష్ణ, నాగరాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సాయం అందజేత

**బోథ్ ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో దేవరాజు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల కాలంలో కళాశాల ప్రాంగణంలో సాయంత్రం తిరిగి ఇంటికి వీళ్లే సమయంలో గుండెపోటుతో మృతి చెందారు.. వారి ఆర్థిక పరిస్థితుల దృశ్య బుధవారం ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్ గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తోటి జూనియర్ కళాశాల, బోథ్ మండల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్, రాష్ట్ర సిబ్బంది, విద్యార్థులు,1,51121/- ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.

## నూతన కమిటీ నియామకం

**నస్పూర్, ఫిబ్రవరి 19, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం నస్పూర్ పట్టణ నూతన కమిటీని శ్రీరాంపూర్ లో బుధవారం ఎన్నుకున్నారు. మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు గుమ్మడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. నస్పూర్ పట్టణ అధ్యక్షుడు వాసు, ఉపాధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి పర్లపల్లి సారయ్య, ప్రచార కార్యదర్శి విజయ్, సలహాదారులు లక్ష్మీనారాయణలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగ్, జిల్లా అధ్యక్షుడు తలారి రాజు నియామక పత్రాలు అందజేశారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**నెరడిగొండ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మండలంలో కుప్టీ కడం వాగులో బుధవారం రోజున ఓ గుర్తు తెలి యని వ్యక్తి మృతదేహం లభ్యంమైనట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పరిశీలించారు. టిషర్టు జిన్ పాయింట్ లో ఉన్న వారు ఎవరనేది తెలియాల్సి ఉంది. వివరాలకై కేసు నమోదు చేసి అన్ని కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు.

## సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవాలు విజయవంతం చేయాలి

● అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం.సంపత్ రావు



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహెూత్సవములు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం సంపత్ రావు ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా డిఎస్పీ రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవో, ఆయా శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం సంపత్ రావు జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26నుంచి 28వ తేదీ వరకు మహా శివరాత్రి మహెూత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ కు ఘనంగా సన్మానం

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** నూతనంగా ఇటీవలే బదిలీపై మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ గా వచ్చిన శివాజీని రాముని చెరువు వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. బుధవారం మంచిర్యాల వాకర్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని కార్యదర్శి పూదారి నరసయ్య,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓరం రాధాకృష్ణ, సలహాదారులు కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి రాజన్న ఆర్.శంకర్ కె.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐ రీ స్క్రీనింగ్ పరీక్షలు



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ మందిరంలో పాఠశాల విద్యార్థులకు, ఐ రీ-స్క్రీనింగ్కు వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల కంటి సమస్యలు ఏర్పడతాయని అందుకు ఆకుకూరలు, గుడ్లు, పాలు మాంసకృతులతో పాటు పసుపు రంగు గల పండ్లను, ఎక్కువగా తీసుకోవాలని, అప్పుడే కంటి సమస్యలు రాకుండా ఉంటాయని అవగాహన కల్పించారు. అంతేగాక ఎక్కువ కాలము టీవీల ముందు గడపకూడదని, సెల్ ఫోన్లను వాడకూడదని పాఠశాల విద్యార్థులకు సూచించారు. ములుగు జిల్లాలో ఒకటి రెండు దఫాలలో ప్రతి పాఠశాల విద్యార్థులకు కంటి సమస్యలపై స్క్రీనింగ్ చేశామని, అందులో 1427 పిల్లలకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించమని, వీరికి రోజుకు 100 మంది విద్యార్థుల చొప్పున ఆర్బిఎస్కె వాహనాల ద్వారా స్కూళ్లకు పోయి పాఠశాల విద్యార్థులను తీసుకొని కంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించి అద్దాల కొరకు ఆర్డర్లు చేస్తున్నామని తెలిపారు.

## మార్చి 8న లోక్ అదాలత్

● జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ విబి నిర్మలా గీతాంబ




**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** జాతీయ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో మార్చి, 08వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించుతున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ వి.బి.నిర్మలా గీతాంబ తెలిపారు. బుధవారం న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించారు. మొదటగా ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "రాజీ మార్గమే రాజమార్గం" అని తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**లక్షేటిపేట,ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. లక్షేటిపేట పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, ట్రాక్టర్ లతో పాటు డ్రైవర్లను పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగితుందని తెలిపారు.

## కోటగుళ్ళు లో కేడీసీ కళాశాల విద్యార్థుల బృందం పరిశోధన

● విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే గండ్ర




**గణపురం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోట గుళ్ల లో హనుమకొండకు చెందిన కాకతీయ డిగ్రీ కళాశాల బృందం విద్యార్థులు బుధవారం పరిశోధన నిర్వహించారు. కోటగుళ్లు సందర్శించిన వారు కోట గుళ్ళు ఆలయ నిర్మాణం, ఆలయం నిర్మించిన టెక్నాలజీ విధానానం పై పరిశోధన చేపట్టారు. హనుమకొండ చెందిన ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల జిజ్ఞాస ప్రాజెక్టుకు ఎంపిక కాగా ప్రాజెక్టు పరిశోధనపై హిస్టరీ లెక్చరర్ సమ్మయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశోధన చేపట్టారు. కాకతీయులు నిర్మించిన కోటగుళ్లతో పాటు రేగొండ మండలంలోని పాండవుల గుట్టలు పరిశోధించి కోటగుళ్ళు పాండవుల గుట్ట చరిత్రను మార్చి 5వ తేదీన హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన సెమినార్ లో వివరించనున్నారు. పరిశోధనకు వచ్చిన కేడీసీ విద్యార్థుల బృందాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు.